## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIII/54/2022**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 09.07.2022 (శనివారం) నుండి 13.07.2022 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

### గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల భారీ వర్షాలు మరియు అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు విస్తారంగా కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

### రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

### హెచ్చరిక

- రాబోవు 48 గంటలలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ మరియు హనుమకొండ జిల్లాలలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.**
- సజ్జ మరియు కొర్రలను పంటలను 31 జులై వరకు విత్తుకోవచ్చును.
- ఆముదం పంటను 31 జులై వరకు విత్తుకోవచ్చును. కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తన శుద్ధి చేయడం వలన మొలక కుళ్ళు తెగుళ్ళను అరికట్టవచ్చు.

### వరి

- నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు మధ్యకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- వరిలో 3 గ్రా. కార్బండాజిమ్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధికి చేసుకోవాలి.
- వరి సాగు చేసే పొలాల్లో, తొలకరి వర్షాలను ఉపయోగించుకొని జనుము లేదా జీలుగను పచ్చి రొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేనిచో పచ్చి రొట్టగా విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జులై 10వ తేదీ తరువాత నారుమడి పోసుకోవాలి.

### మొక్కజొన్న

- వర్షాధారంగా పండించే మొక్కజొన్న పైరును విత్తుటకు జూన్ 15 నుండి జులై ఆఖరు వరకు అనుకూలమైన సమయం. జూన్ 15 నుండి జులై 15 వరకు దీర్ఘకాలిక మరియు మధ్యకాలిక రకాలు మరియు జులై 15 నుండి జులై ఆఖరు వరకు స్వల్పకాలిక రకాలను విత్తుకోవచ్చు.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు కిలో విత్తనానికి 6.0 మి.లీ. సాయంట్రానిలిప్రోల్ + థయోమిథాక్జామ్ తో విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే తొలిదశలో మొక్కలను కత్తెర పురుగు బారినుండి కాపాడుకోవచ్చును.

### ప్రత్తి

- ప్రత్తి పంటను జూలై 20వ తేది వరకు విత్తుకోవచ్చు.
- బి.టి ప్రత్తి సాగులో ఎకరానికి 20-24 కి. భాస్వరమును విత్తేసమయంలో వేయవలెను.
- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను ఉపయోగించుకొని ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 రోజుల వయసున్న పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం. మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేయాలి.

### సోయాచిక్కుడు

- సోయాచిక్కుడు పంటను తేలికపాటి నేలలో సాగు చేయరాదు.
- సోయాచిక్కుడు పంటను జూలై 10 తేదీ వరకు  మొక్కల మధ్య ఎడము తగ్గించి విత్తుకోవాలి.
- ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వలన 25 రోజుల పంటలో అంతరకృషి చేయడం వీలుకాని చోట 250 మి.లీ. ఇమాజితాపిర్ 10% SL లేదా 40గ్రా. ఇమాజితాపిర్ + ఇమాజమాక్స్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి గడ్డి మరియు వేడల్పాకు కలుపు జాతి మొక్కలను నివారించ వలెను.
- సోయాచిక్కుడు పంటలో చిత్త పురుగులు గమనించడమైనది.  నివారణకు, 1.5 గ్రా ఎసిఫేట్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 0.3 గ్రా. థాయోమిథాక్సం మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బీర మరియు కాకర పంటలలో పండు ఈగ ఆశించుటకు అనుకూలం. వీటి ఉదృతిని గమనించుటకు ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.  నివారణకు, 2 మి.లీ. వేపనూనె లేదా 1 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### పశుపోషణ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

------------------------------------------------------------------------------------------------------------ -------------

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

## PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

**Bulletin No. XXXIII/54/2022**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 08.07.2022 (Saturday) TO 13.07.2022 (Wednesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days heavy rains occurred at many places and light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 26-36$^0$C and 21-25$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, moderate to heavy rains very likely to occur at many places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 25-33$^0$C and 19-24$^0$C respectively.

## Warning

- Heavy to very heavy rain very likely to occur at isolated places over Adilabad, Nirmal, Nizamabad, Rajanna Sirsilla, Siddipet, Kumarambheem Asifabad, Mancherial, Mulugu, Bhadradri Kothagudem, Mahabubabad, Warangal and Hanamkonda districts during next 48 hours.

## Weather based Agromet Advisories

- **Drain out excess water from the fields of rainfed crops wherever heavy rainfall received.**
- Take up sowing of Bajra and Korra up to 31st July.
- Take up sowing of Castor crop up to 31st July. Seed treatment with Thiram or Captan @ 3g per kg seed to avoid seedling rot in Castor.

### Rice

- Farmers are advised to raise rice nurseries of medium duration varieties wherever sufficient water is available.
- Paddy seed should be treated with Carbendazim @ 3g per kg seed.
- By taking advantage of the present rains, take-up sowing of Sunhemp or Dhaincha as in-situ green manure crop preceding rice. Sow Greengram as catch crop preceding rice depending on the availability of release of water.
- Sow the paddy nurseries of Telangana Sona (RNR 15048) rice from 10$^{th}$ July.

### Maize

- Rainfed maize may be sown from up to 31st July. Long and medium duration hybrids may be sown between up to 15th July and short duration hybrids may be sown between up to 31st July.
- To control Fall Army Worm, seed may be treated with Cyantraniliprole + Thiamethoxam @ 6 ml per kg seed.

### Cotton

- Take up sowing of Cotton up to 20th July.
- Apply 20-24 kg phosphorus per acre at the time of sowing as basal application to the Bt cotton crop.

- By taking the advantage of the recent rains, apply 25 kg Nitrogen as urea and 20 kg potash as Muriate of Potash per acre as 1st top dressing at 20 days after sowing by pocketing method at 07-10 cm away from the plants.

**Soybean**

- Don't sow the Soybean crop in light soils.
- Take up sowing of Soybean up to 10th July at closer spacing.
- Wherever Intercultivation is not possible after 25 days after sowing due to recent heavy rains, spray Imazethapyr 10% SL @ 250 ml or Imazethapyr + Imazamox @ 40 g in 200 liters of water per acre to control Grasses and Broad Leaved weeds.
- Incidence of Flea Beetle is noticed. To control, spray Acephate @ 1.5 g or Dimethoate @ 2 ml or Thiodicarb @ 1.5 g per liter of water.

**Vegetables**

- If incidence of sucking pests is noticed to control spray Acephate @ 1.5 g per litre of water.
- If incidence of Damping off is noticed in Tomato, Brinjal, Chilli and Marigold nurseries, drench nursery bed with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Fruit Fly in Ridge Gourd and Bitter Gourd. Monitor the incidence by placing 10 pheromone traps per acre. If incidence is more, to control Fruit Fly spray Neemoil @ 2 ml or Novaluron @ 1 ml per liter of water.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

**Senior Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**